ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 75 అమృత్ భారత్ స్టేషన్ లను ఒకే సారి ప్రారంభించడం భారత రైల్వేలు గత దశాబ్దంలో సాధించిన పరివర్తనను ప్రతిఫలిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈ రోజు భారత్ , బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద భద్రత పరిస్థితిని సమీక్షిస్తారు.

3. 95 కోట్ల మందితో కూడిన మన ఓటర్ల జాబితా మన దేశ ప్రజాస్వామ్య చరిత్రకు ఒక సజీవ పత్రమని ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.

4. ఫీఫా ప్రపంచ కప్పు ఫుట్ బాల్ లో ఈరోజు మూడో స్థానం కోసం మ్యాచ్ జరుగుతుంది. జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ లో పీ వీ సింధు ఈరోజు మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడతారు.

**PM MODI ON AMRIT BHARAT STATION**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం పంజాబ్‌లోని జలంధర్ నుండి 20 రాష్ట్రాల వ్యాప్తంగా పునరాభివృద్ధి చేసిన 75 రైల్వే స్టేషన్లను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమాలలో ఒకటైన 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద ఈ స్టేషన్లను ఆధునీకరించారు. సుమారు 1,570 కోట్ల రూపాయల వ్యయంతో

అభివృద్ధి చేసిన ఈ స్టేషన్లను ఆధునిక, ప్రయాణీకుల అనుకూల సదుపాయాలు గల కేంద్రాలుగా మార్చారు. 'విరాసత్ భీ, వికాస్ భీ' అనే స్ఫూర్తితో పునరాభివృద్ధి చేయబడిన ఈ స్టేషన్లలో స్థానిక సంస్కృతి, వారసత్వం వాస్తుశిల్పాన్ని ప్రతిబింబించే అంశాలను చేర్చారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... పునరాభివృద్ధి చేసిన 75 రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ రైల్వే సాధించిన వేగవంతమైన పరివర్తనను ప్రతిబింబిస్తుందని అన్నారు.

**BYTE ... PM MODI ON AMRIT BHARAT STATION**

అంతకుముందు అదే రోజున, ప్రధానమంత్రి మోదీ హర్యానాలోని జింద్ రైల్వే స్టేషన్ నుండి ప్యాసింజర్ సర్వీసును జెండా ఊపి ప్రారంభించడంతో భారతదేశానికి మొదటి హైడ్రోజన్ ఆధారిత రైలు లభించింది. ఈ రైలు జింద్ సోనిపట్ రైల్వే స్టేషన్ల మధ్య నడుస్తూ 89 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. మోదీ జింద్‌లో సుమారు 14,700 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి దేశానికి అంకితం చేశారు. ఆ తర్వాత, ప్రధానమంత్రి చండీగఢ్‌లో ఆరోగ్య సంరక్షణ, విద్య రహదారి మౌలిక సదుపాయాల రంగాలకు సంబంధించి 4,700 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**NSD**

**AMIT SHAH-BSF:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు పశ్చిమ బెంగాల్‌లోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో ఉన్న జుమాగచ్‌లోని బీఎస్ఎఫ్ ( BSF) 18వ బెటాలియన్ సరిహద్దు అవుట్‌పోస్ట్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా షా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడతారు, అలాగే 'ప్రహరీ సమ్మేళనం'లో ప్రసంగిస్తారు. దీనితో పాటు ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, బీఎస్ఎఫ్‌కు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. పశ్చిమ బెంగాల్‌లో మూడు రోజుల పర్యటన నిమిత్తం కేంద్ర హోంమంత్రి నిన్న రాత్రి సిలిగురిలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయానికి

చేరుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి స్వాగతం పలికారు.

ఈ రోజు తదుపరి భాగంలో, హోంమంత్రి సిలిగురిలో ఒక సమావేశానికి అధ్యక్షత వహించి, రాష్ట్రంలో సరిహద్దు నిర్వహణ భద్రతకు సంబంధించిన అంశాలను సమీక్షిస్తారు. అలాగే రాష్ట్రంలో మూడు కొత్త నేర చట్టాల అమలు తీరును అంచనా వేయడంతో పాటు, జనన మరణాల నమోదుకు సంబంధించిన విషయాలపై విడిగా మరొక సమావేశాన్ని నిర్వహిస్తారు. అనంతరం షా ఈ రోజు సాయంత్రం కోల్‌కతాకు తిరుగుపయనమవుతారు.

**NSD**

**GOYAL-ESTONIA:**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఎస్టోనియా విదేశాంగ మంత్రి మార్గస్ త్సాహ్క్నాతో సమావేశమయ్యారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ పరివర్తన, సైబర్ భద్రత అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో భారత్-ఎస్టోనియా సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరు నేతలు నిన్న చర్చించారు. అలాగే భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలు విజయవంతంగా ముగిసిన తర్వాత తలెత్తే కొత్త అవకాశాలపై కూడా వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఇండియా-ఎస్టోనియా బిజినెస్ ఫోరమ్'ను ఉద్దేశించి గోయల్ ప్రసంగిస్తూ, భారత దేశ  డిజిటల్ సామర్థ్యాలను విస్తృతిని ప్రపంచ స్థాయి ఉత్పాదకతతో జత చేయడం ద్వారా, అలాగే ఇండియా-ఈయూ ఎఫ్‌టీఏ ఫ్రేమ్‌వర్క్ మద్దతుతో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంపొందించుకోవచ్చని భారత్-ఈయూ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.

**NSD**

**JITENDRA-PLENARY SESSION:**

కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు న్యూఢిల్లీలో జరగనున్న పెన్షన్ లిటిగేషన్ పై 2వ జాతీయ వర్క్‌షాప్ ప్లీనరీ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భాగస్వాములందరి మధ్య మరింత మెరుగైన సమన్వయాన్ని

పెంపొందిస్తూ, పెన్షన్ వివాదాల నిర్వహణను మెరుగుపరచడం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ వర్క్‌షాప్ పునరుద్ఘాటిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. అన్ని మంత్రిత్వ శాఖలు విభాగాలకు చెందిన నోడల్ అధికారులు, ప్యానెల్ కౌన్సిల్స్ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటారు.

**NSD**

**REV. CEC-CONFERENCE**:

భారతదేశంలో ఎన్నికలు రాజ్యాంగం, ఎన్నికల చట్టాలు కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాల ప్రకారమే జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ రోజు చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత మీడియా సదస్సులో ఆయన ప్రసంగిస్తూ... దేశంలోని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన వారందరి ద్వారా మొత్తం ఎన్నికల ప్రక్రియ ఏకకాలంలో ఆడిట్ చేయబడుతుందని తెలిపారు. దాదాపు 95 కోట్ల మంది భారతీయులతో కూడిన భారతదేశ ఓటర్ల జాబితా అనేది కాలక్రమేణా డైనమిక్‌గా అభివృద్ధి చెందుతున్న ఒక సజీవ పత్రమని కుమార్ అభివర్ణించారు. ఓటర్ల జాబితాల తయారీలో ఉండే చట్టబద్ధమైన రక్షణలను ప్రస్తావిస్తూ, ఈ ప్రక్రియలో ఏకకాల ఆడిటర్లుగా 12 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల మందికి పైగా బూత్ స్థాయి ఏజెంట్లు చురుగ్గా పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు. అలాగే ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియలో పాల్గొన్నందుకు భారతదేశ ఓటర్లందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**NSD**

**CEC ON NOMINATION FORMS:**

ఎన్నికల్లో పోటీ చేసే ప్రతీ అభ్యర్థి కూడా నామినేషన్ పత్రాలను సక్రమంగా దాఖలు చేయడమనేది ఇది వారి బాధ్యత అని కూడా ఎన్నికల ప్రధాన కమీషనర్ తెలియజేశారు. సదస్సు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఆయన రాజ్యసభలో తెలంగాణ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ పత్రాల్ని తిరస్కరించడంపై ప్రస్తావించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రంలో ప్రతీ కాలంను కూడా పోటీ చేస్తున్న అభ్యర్థే స్వయంగా నింపడం తప్పని సరి అని ఆయన తెలియజేశారు. కొన్ని సార్లు దీన్ని

విస్మరించినప్పటికీ రాజకీయ ప్రత్యర్థులు ఖచ్చితంగా ఈ అంశాన్ని తమ దృష్టికి తీసుకువస్తారని, ప్రత్యర్థుల నుంచి ఫిర్యాధు రాని పక్షంలో పరిస్థితి వేరేగా ఉండేదని ఆయన చెప్పారు. కోర్టు కేసులు నమోదు చేసేందుకు మీనాక్షి నటరాజన్ కి సమయం ఇచ్చినప్పటికీ, ఆమె ఆ అవసకాశాన్ని ఉపయోగించుకోలేదని ఎన్నికల ప్రధాన కమీషనర్ తెలియజేశారు.

MSM RNU HYD

**MEA BRIEFING:**

ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్‌పై భారత్, జపాన్ దేశాల మధ్య చర్చలు చక్కగా సాగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన ఒక పోస్ట్‌పై అడిగిన ప్రశ్నకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ, ఆ పోస్ట్ పూర్తిగా ఒక వ్యక్తిగత అభిప్రాయమని, వాస్తవాలతో దానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... జపాన్ దేశం ఇ-20 రైలు సిరీస్‌ను సరఫరా చేస్తుందని, అయితే ఆ రైలు ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నందున 2030 ప్రారంభంలో మాత్రమే అది అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు. ఉగ్రవాదం పై పాకిస్థాన్ వైఖరిని భారత్ ఖండిస్తోందని ఆయన చెప్తూ పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ జమ్మూ కాశ్మీర్ లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాల మొత్తం భాగం ఎల్లప్పుడూ భారతదేశంలో అంతర్భాగమేనని ప్రభుత్వం స్పష్టం చేస్తూ వస్తోందని అంశంపై విదేశాంగ శాఖ ప్రతినిధి పునరుద్ఘాటించారు.

BYTE ... JAISWAL ON TERROR

**NSD**

**BADMINTON:**

టోక్యోలో ఈ రోజు ఉదయం జరగనున్న జపాన్ ఓపెన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి. సింధు ప్రపంచ నంబర్ 4 క్రీడాకారిణి, చైనాకు చెందిన చెన్ యుఫెయ్‌తో తలపడనుంది.

**NSD**

**FIFA WORLD CUP**:

ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా ఈ రాత్రి మయామి స్టేడియంలో యూరప్ ప్రత్యర్థులు ఫ్రాన్స్, ఇంగ్లాండ్ జట్లు మూడో స్థానం కోసం జరిగే ప్లే-ఆఫ్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఈ రాత్రి 02:30 గంటలకు ప్రారంభం కానుంది.

**NSD**

**GARIFIELD SOBERS – DIES**:

వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ తన 89వ ఏట కన్నుమూశారు. ఈ క్రికెటర్ మరణాన్ని ఆయన కుమారుడు డేనియల్ ధృవీకరించారు. క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా సోబర్స్ ను పరిగణిస్తారు.

**NSD**

**PM MODI ON AMRIT BHARAT STATION**

Prime Minister Narendra Modi virtually inaugurated 75 redeveloped railway stations across 20 states from Jalandhar in Punjab last evening. These stations have been modernised under the Amrit Bharat Station Scheme (ABSS) which is one of the world's largest station redevelopment programmes. Developed at a cost of about 1,570 crore rupees, these stations have been transformed into modern, passenger-friendly facilities. Redeveloped in the spirit of 'Virasat Bhi, Vikas Bhi', the stations incorporate elements reflecting local culture, heritage and architecture. Speaking on the occasion, Mr Modi said, inauguration of 75 redeveloped railway stations reflect the rapid transformation that Indian Railways has undergone over the past few years. **PM MODI ON AMRIT BHARAT STATION** Earlier in the day, India got its first hydrogen-powered train, when Prime Minister Modi flagged the passenger service from Jind railway station in Haryana. The train will run between the Jind and Sonipat railway stations and cover the 89-km distance in two hours. Mr Modi also laid the foundation stone and dedicated to the nation several development projects worth around 14,700 crore rupees in Jind. Later, the Prime Minister launched development works worth over 4,700 crore rupees in Chandigarh, spanning healthcare, education and road infrastructure.

**<><><>**

Union Home Minister Amit Shah will today visit the BSF's 18th Battalion Border Outpost at Jumagach in West Bengal, located near the India-Bangladesh border. Mr Shah will interact with BSF personnel, address a 'Prahari Sammelan', participate in a plantation drive, and inaugurate and lay the foundation stone for several BSF-related development projects. The Union Home Minister reached Bagdogra Airport in Siliguri last night on three-day visit to West Bengal. Mr Shah was received by West Bengal Chief Minister Suvendu Adhikari on his arrival at the airport. Later in the day, the Home Minister will chair a meeting in Siliguri, to review border management and security-related issues in the state. He will also assess the implementation of the three new criminal laws in the state and hold a separate meeting on matters related to birth and death registration. Mr Shah will leave for Kolkata this evening.

**<><><>**

Commerce and Industry Minister Piyush Goyal met Estonia's Foreign Affairs Minister Margus Tsahkna in Tallinn. The two leaders yesterday discussed ways to further strengthen India-Estonia cooperation in trade, investment, digital transformation, cyber security and emerging technologies. They also exchanged views on creating new opportunities following the successful conclusion of India-EU Free Trade Agreement negotiations. Addressing the India-Estonia Business Forum in the presence of Mr Tsahkna, Mr Goyal said, combining India's digital capabilities and scale with world-class manufacturing, supported by the India-EU FTA framework, can further boost bilateral ties and strengthen the India-EU partnership.

**JITENDRA-PLENARY SESSION:** Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh will address the plenary session of 2nd National Workshop on Pension Litigation in New Delhi today. The Ministry said, the workshop reiterates Government’s commitment for improving pension litigation management ensuring greater coordination amongst all stakeholders. Nodal Officers and Panel Counsels of all Ministries and Departments will attend the workshop. <><><>

**REV. CEC-CONFERENCE**: Chief Election Commissioner Gyanesh Kumar today emphasised that elections in India are held according to the Constitution, Electoral Laws and instructions of the Election Commission of India issued from time to time. Addressing the All India Media Conference

in New Delhi, Mr Kumar said, the entire electoral process is concurrently audited by the stakeholders involved in the electoral process in the country. Mr Kumar said that India's Electoral Rolls with nearly 95 crore Indians are a living document which is dynamically evolving with time. Referring to the statutory safeguards that underlie the preparation of Electoral Rolls, he added that over 12 lakh Booth Level Officers (BLOs) and over 15 lakh Booth Level Agents (BLAs) are involved actively in the process as concurrent auditors.  He also expressed gratitude to all electors of India for their participation in the Special Intensive Revision (SIR) process. The theme of the conference was Connecting stakeholders, strengthening democracy: Role of media in elections.

**MEA BRIEFING:** The Ministry of External Affairs has said, discussions between India and Japan on the Mumbai-Ahmedabad High-Speed Rail project are progressing well. Replying to a question regarding a social media post related to the project, External Affairs Ministry Spokesperson Randhir Jaiswal said, the post reflects an individual opinion and is at considerable variance with the facts. Briefing the media in New Delhi, he said, Japan will provide the E20 train series, but only in the early 2030s, as the train is still under development. **BYTE- RANDHIR JAISWAL** On Pakistan-occupied Jammu and Kashmir (PoJK), the MEA Spokesperson said that the government has always maintained that the entire Union Territories of Jammu and Kashmir and Ladakh are an integral part of India.

In Badminton, star Indian shuttler and two-time Olympic medallist PV Sindhu will face world No. 4 Chen Yufei of China in the Women's Singles semi-finals of Japan Open in Tokya this morning.

In FIFA World Cup, European rivals France and England will lock horns in the third-place playoff match at the Miami Stadium tonight. The match is scheduled to begin at 02:30 AM, Indian Standard Time.

**GARIFIELD SOBERS – DIES**: West Indies cricket legend Sir Garfield

Sobers passed away today at the age of 89. The death of the legendary cricketer was confirmed by his son Daniel. One of the finest all-rounders the game has ever seen, Sobers played 93 Tests and scored 8,032 runs at

57.78 with 26 centuries and 30 half-centuries between March 1954 to April 1974.